సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, జూలై 23, 2024

డిజిటల్

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : రెండవ విడత పంట రుణమాఫీ సాధ్యమైనంత త్వరగా అమలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రుణమాఫీ 2024లో మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలకు సంబంధించి 11.50 లక్షల కుటుంబాలకు 6098.94 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. వీటిలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన సమాచారం మేరకు 11.32 లక్షల కుటుంబాలకు 6014 కోట్ల రూపాయలు జమ కావడం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన 84.94 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ కాలేదన్నారు. ఆర్ బీ ఐ వారు సూచించిన వివరాల ప్రకారం అట్టి రైతుల ఖాతాలలో పేర్కొన్న సాంకేతిక సమస్యలను సరిచేసి, ఆర్ బీ ఐ నుండి నిధులు వెనక్కి రాగానే తిరిగి ఆయా ఖాతాలకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాణిజ్య బ్యాంకులకు అనుసంధానం చేయబడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సీడెడ్ సంఘాలు)కు సంబంధించి మిగిలిన కొన్ని రుణఖాతాల (15,781) తనిఖీ నేటితో పూర్తవుతుందని అన్నారు. పూర్తయిన వెంటనే ఆ ఖాతాలకు కూడా రుణమాఫీ నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



### త్వరగా రెండో విడుత

# రుణమాఫీ

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# ఉగ్ర గోదారి

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- 49.05 అడుగులకు చేరిన నీటిమట్టం




తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : గోదావరి నది ఉప్పొంగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తుతుంది. భద్రాచలం వద్ద 48 అడుగులకు గోదావరి నీరు చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు గోదావరి నీటి మట్టం 49.05 అడుగులకు చేరింది. నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. గోదావరి నది ఉప నదులకు కూడా వరద నీటితో ఉప్పొంగుతోన్నాయి. కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పుష్కర ఘాట్ ల వద్ద ఉన్న స్థానికులను అధికారులు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు పంపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో వాగులు పొంగుతోన్నాయి. ఏజెన్సీ ప్రాంతాల నుంచి చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలంలో ఆరు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.



## బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**బీజేపీ బీసీ మోర్చా నాయకులు**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బిజెపి ఓబీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్లను, గంగపుత్రులకు చేప పిల్లలను పంపిణీ చేసి గౌడ్స్ కు చేనేతలకు విశ్వబ్రాహ్మణులకు ఇతర బీసీలకు దక్కాల్సిన సదుపాయాలను వెంటనే అమలు చేయాలని దుండిగల్ గండి మైసమ్మ మండల ఆఫీస్ ముందు బిజెపి ఓబీసీ మోర్చా నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి కౌన్సిలర్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, దుండిగల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కొంపల్లి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నరసింహ చారి, సతీష్ సాగర్, చక్రధర్, దూలపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఏపీఓ మారుతికి దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఆయన ఉమ్మడి మండలంలోని ఆరు సంవత్సరాలు ఉద్యోగం పూర్తి చేసుకొని నేడు వర్ని మండలానికి బదిలీపై వెళ్తున్నారని వారు పేర్కొన్నారు. ఆయన ఉమ్మడి మండలాల్లోని చేసిన సేవలను గుర్తించి దళిత సంఘాల నాయకులు సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిఓ మారుతి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేస్తూ గ్రామ అభివృద్ధితో పాటు, పారిశుద్ధ్య పనులను, నర్సరీల పెంపకంలో ముఖ్యమైన పాత్ర వహించేవారని వారు అన్నారు..ఆయన దగ్గరికి గ్రామ ప్రజలు వెళ్లిన అతను వారిని ఇబ్బంది పెట్టకుండా పనిచేసి పంపించే వ్యక్తి అని గుర్తు చేశారు. ఆయన ఏ మండలానికి వెళ్లిన గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ ప్రజలు మనలు పొందే వ్యక్తి అని దళిత నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల దళిత నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, మాల మహానాడు ఉమ్మడి మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న ఖాలే సాయిలు, బేగరి రాములు,పుప్పల సాయిలు, సైదయ్య, దావులయ్య ,విజయ్, రాము జీవన్, శివశంకర్ ,రమేష్, వడిత్య తారా సింగ్, పాత్రికేయుల బృదం తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ

### కలెక్టర్ సత్యప్రసాద్




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల పట్టణంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో, సోమవారం రోజున నిర్వహించిన రుణ మాఫీ కార్యక్రమంలో కలెక్టర్ బి , సత్య ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు 2 రోజుల క్రితం రుణమాఫీ కావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క రైతు కుటుంబంలో రైతు రుణాలు ఫస్ట్ పేజ్‌లో భాగంగా ఒక లక్ష వరకు రుణమాఫీ కావడం జరిగిందని ఆయన తెలిపారు. జగిత్యాల జిల్లాకు 39,000 వేల 523 మందికి బెన్ఫిషర్లు ఉన్నారని, వారందరికీ రూ.207 కోట్లు వారి ఖాతాలో జమ కావడం జరిగిందని, అలాగే ఆగస్టు 15 తేదీలో ప్రతి ఒక్క రైతుకు కచ్చితంగా రెండు లక్షల లోపు రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని ఒకటి రెండు బ్యాంకులో ఇండియన్ బ్యాంకు అయినా కంప్లైంట్స్ రావడం జరిగిందని, రైతు రుణమాఫీ సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్ ఆఫీసులో గ్రీన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మండలంలో కూడా గ్రీన్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 30 కంప్లైంట్ గ్రీన్ సెల్ ద్వారా రావడం జరిగిందని ఆయన తన్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని 20 కాంప్లెక్స్ రావడం జరిగింది అని, అది ప్రామాణికం కాదు అని అన్నారు, ఆధార్ కార్డు మరియు బ్యాంకు వివరాలు పాస్ బుక్ వివరాలు తప్పుగా ఉన్న పేర్లు మిస్ అవ్వడం వల్ల కొంత మంది రైతులు ఆందోళన చేస్తున్నారు, వారు ఎటువంటి ఇబ్బంది అవసరం లేదని వారికి బ్యాంక్ వివరాల ఆధారంగా కాండేట్ ఒక్కరూ ఐతే ఇబ్బంది ఏమి ఉండదని తెలిపారు. అలాగే పట్టాదారు పాస్ బుక్ లేదు అన్నవారు ఎమ్మార్వో ఆఫీస్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారి వాణి , డిపిఆర్ఓ , లక్ష్మణ్ కుమార్ , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

- ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ..
- డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తా : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వారి డిమాండ్లను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా డిమాండ్లను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

జీవో ఎం.ఎస్. నెంబర్ 15/2009 ప్రకారం ముదిరాజ్ లను బీసీ–డీ నుంచి బీసీ– ఏ లోకి మార్చాలన్నారు.

ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయలను కేటాయించి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలన్నారు.

చెరువులు, కుంటాలపై, మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్ /బెస్త / గంగపుత్ర / గూండ్ల కులస్తులకు మాత్రమే చెరువులు కుంటలపై హక్కులు కల్పించాలన్నారు.

మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్ కులస్తులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.


ముదిరాజుల కేటాయించిన అసైన్డ్ భూములను పునరుద్దరించి పాస్ పుస్తకాలను అందజేయాలన్నారు.

బీసీ క్రిమిలేయర్ నుంచి ముదిరాజులను తొలగించే విధంగా కేంద్రానికి సిఫారసు చేయాలన్నారు.

50 సంవత్సరాల నిండిన ముదిరాజులకు ఆసరా పెన్షన్ అందజేయాలన్నారు.


6 వేలకు పై చీలుకు ఉన్న అన్ని సొసైటీలకు 100% ఉచితంగా చేపల పంపిణీ చేయాలి.

తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ముదిరాజును నియమించాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన వారిలో నిజాంపేట్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, బాచుపల్లి మాజీ ఎంపిటిసి సత్యనారాయణ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు చినంగి మల్లేష్ ముదిరాజ్, ఉప్పరి కృష్ణ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, హరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు పెంచాలి

## ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలలోపే కుల గణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23శాతం నుండి 42శానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించిన రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ మరచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్నా నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఎం.బి.సి. కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్యా కోసం వడ్డీ లేకుండా పూచి కత్తు లేకుండా 10 లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిట్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు తెరలేపినట్లుగా అర్థమవుతుంది. ముదిరాజ్, గంగాపుత్ర,గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక, సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని కనీసం క్యాబినెట్లు నిర్ణయాలు గాని తీసుకోలేదు. పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వ ర్యంలో మీకు నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం వారం రోజుల్లో పై విషయాలపైన చర్యలు ప్రారంభించక పోతే లక్ష మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, ఓబీసీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరుమడ్ల చరణ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్,కోరుట్ల ఓబిసి పట్టణ అధ్యక్షుడు గంద్ర వెంకటేష్, బిజెపి నాయకుడు జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేష్, సీనియర్ నాయకులు తునికి భాస్కర్, ఆకుల రంజిత్, బీజేపీ మండల అధ్యక్షుడు పంచరి విజయ్, సంకు నరేందర్, కాలాల సాయి చందు, నాయకులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలను పరిష్కరించాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు వేముల నవీన్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఓబీసీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసిల్దార్ కి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఓబిసి డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు మాట్లాడుతూ 7నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి బీసీ డిక్లరేషన్ చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారని,గొల్ల కుర్మల కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత100 రోజులలోనే రెండవ దశ గొర్ల పంపిణీ చేస్తామని ఇప్పటివరకు ఎలాంటి పంపిణీ కార్యక్రమం చేయలేదని ఆయన మండిపడ్డారు. అనంతరం కోటగిరి మండల బీజేపీ మండల అధ్యక్షులు వేముల నవీన్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ ఏమైందిని , ఎంబీసీ కులాలకు ప్రభుత్వ మంత్రిత్వశాఖ ఏర్పాటు ఏమైందిని బీసీ కులాలకు సమగ్ర అభివృద్ధి ఇప్పటివరకు కరువైందని గంగ పుత్రులకు చేపపిల్లల పంపిణీ చేయలేదనీ ముదిరాజ్ ,గంగపుత్ర, గౌడ్స్,మున్నూరు కాపు,పద్మశాలి, రజక కులాలకు ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భాజపా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి మక్కయ్య, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు కోటగిరి బీజేపీ మండల అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, మామిడి శ్రీనివాస్, ఎడ్డడి రాజు, వేముల కాశీరాం, నల్లోల సాయిలు, మామిడి సాయిలు, నాయకులు, పాల్గొన్నారు.





## ఇద్దరిపై పీడీ యాక్ట్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** గత కొంత కాలం నుండి కోరుట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో హత్య కేసులలో, సుఫారి హత్య కేసులు మరియు బలవంతపు వసూళ్లు కేసులలో నిందితులైన విత్తనాల నాగరాజు, గుడ్ల విశాల్ కోరుట్లకు చెందిన ఇద్దరు వ్యక్తులపై జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ నమోదు చేయగా, ఈ రోజు ఇద్దరిపై అధికారికంగా పిడి యాక్ట్ ప్రభుత్వంచే ధ్రువీకరించబడినది. ప్రస్తుతం వీరిద్దరూ చర్లపల్లి జైలు హైదరాబాద్ నందు ఉన్నారు. భారతీయ ఆయుధ చట్ట ప్రకారం మూడు కేసులను ప్రాథమికంగా తీసుకొని పిడి యాక్ట్ నమోదు చేయటం జరిగినది. పిడి యాక్ట్ నమోదుకు కృషి చేసిన కోరుట్ల సీఐ సురేష్ మరియు ఎస్ఐ కిరణ్‌కుమార్ లను మెట్‌పల్లి డీఎస్పీ ఉమమహేశ్వర రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## 'ఫోర్స్ నైన్' సెక్యూరిటీ, కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జీడిమెట్ల డివిజన్ విమానపురి కాలనీలో అనిల్ జేమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫోర్స్ 9" సెక్యూరిటీ & కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు కుంట వేణు, నార్లకంటి శ్యామ్ సుందర్, బలరాం, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు కోరుట్ల విద్యార్థి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు బెల్లంపల్లి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ లో నిర్వహించిన స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో 6వ తరగతి చదుతున్న శివమణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.

# మొదటి గురువులు తల్లిదండ్రులే

## వాసుదేవ ఆశ్రమంలో తల్లిదండ్రులకు పాద పూజ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సూరారం కాలనీ వాసుదేవ ఆశ్రమంలో గురుపూర్ణిమ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం గీత శ్రీధరాచార్యుల సమక్షంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా హనుమాన్, సాయిబాబా విగ్రహాలకు ఉదయం నుండి సుప్రభాత సేవతోపాటు పాలభిషేకం, షోడశ పూజ హనుమాన్, సాయి చాలీసా పారాయణము కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం చిన్నారులచేత వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆధ్యాత్మిక గురూజి ఋషి ప్రభాకర్ శిష్యులు ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువును, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ లను గురుపౌర్ణమి పురస్కరించుకొని గురు సత్కారం, పాదపూజ ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువు పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రుల పట్ల ఎల్లప్పుడూ భక్తిశ్రద్ధలతో ఉంటామని, వారు చెప్పే మాటలు వింటామని, సద్బుద్ధితో ప్రవర్తిస్తామని తల్లిదండ్రుల సుముఖముగా ప్రమాణం చేయించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ అజ్ఞాన అంధకారాలను తొలగించేవాడే గురువని, మనకు ఆది గురువులు తల్లిదండ్రులే అని, ఈ సందర్భంగా వారిని పూజించుకోవడం సర్వోత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ ఆశ్రమం ఆలయ ధర్మకర్త బ్రహ్మానందరావు ఒకులాదేవి, సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్, హనుమంతరాయ శర్మ, హరి రాఘవేంద్ర, సాయి శ్రీజ, కార్తీకాచార్యులు, సూర్యనారాయణ, రామకృష్ణ, పద్మావతి, శంకర్రావు, భారతి, కమలమ్మ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# హీరోయిన్‌గా పనికిరావు అన్నారు

## అపర్ణా బాలమురళి

మలయాళ బ్యూటీ అపర్ణా బాలమురళి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సూర్య 'ఆకాశం నీ హద్దురా' సినిమాతో తెలుగుతో పాటు తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా హిట్ అయిన భామకి మాత్రం అవకాశాలు అంతంతా మాత్రంగానే ఉన్నాయి. ఈ సినిమా అనంతరం పలు తమిళ మలయాళ సినిమాల్లో కని పించిన అపర్ణా తాజాగా 'రాయన్'(Rayaan) తో ప్రేక్షకుల ముందుకు రానుంది. కోలీవుడ్ నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సందీప్ కిషన్‌కు జోడిగా అపర్ణా నటిస్తుంది. అయితే ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటుంది అపర్ణా. ఈ క్రమంలోనే ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. అందరూ లావుగా ఉన్నావు అమ్మ పాత్రలు చేస్తావా అని కామెంట్లు చేసేవారని తెలిపింది. తాను సినిమా రంగంలోకి వచ్చిన కొత్తలో సన్నగా ఉండేదాన్ని. అప్పుడే జీవి ప్రకాశ్‌తో సర్వం తాలమయం అనే సినిమా చేశాను. అయితే ఈ సినిమా అనంతరం అనుకోకుండా లావయ్యాను. దీంతో ఆఫర్స్ తగ్గిపోయాయి. ముఖ్యంగా ఎవరిని కలిసిన మీకు అమ్మ పాత్రే సూట్ అవుతుంది అంటూ మెహం మీద చెప్పేవారు. ఈమె హీరోయిన్‌గా పనికిరాదు అన్న కామెంట్లు కూడా వెనక నుండి వినిపించాయి. సోషల్ మీడియాలో కూడా నా మీద ట్రోల్స్ వచ్చేవి. అవి చూసి మొదట్లో చాలా బాధపడ్డాను. ఇండస్ట్రీలోకి అస్సలు రాకుండా ఉండాల్సింది అని అనుకున్నాను. లాక్ డౌన్ కంటే ముందు సుధ కొంగరా సినిమా 'ఆకాశం నీ హద్దురా కు ఆడిషన్ జరిగితే వెళ్లాను. సుధా మేడమ్ నా నటన చూసి ఒకే చేసింది. ఈ సినిమాలో నేను ఉంటాను అని కూడా ఎప్పుడు అనుకోలేదు. ఈ సినిమాలో బొమ్మి పాత్ర నాకు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇప్పుడు రాయన్‌లో చేస్తున్నా ఇది కూడా నాకు గుర్తుండిపోయే పాత్ర అవుతుందంటూ అపర్ణా చెప్పుకోచ్చింది.